క్లుప్తంగా

5న చలో హైదరాబాద్



డిచ్‌పల్లి: రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 5న ఛలో హైదరాబాద్ మహాధర్నా కార్యక్రమం చేపట్టినట్లు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జిల్లా కార్యదర్శి జేపీ గంగాధర్ పేర్కొన్నారు. కార్మికులు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. మండలంలోని మెంట్రాజ్‌పల్లిలో మంగళవారం ఆయన గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి మాట్లాడారు. పంచాయతీ కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసమే మహాధర్నా చేపట్టామన్నారు. కార్మికులు కిరణ్, నారాయణ, గంగు, సాయిలు,శేఖర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూలో ఎండీఎం కార్మికుల చేరిక



సిరికొండ: మండలానికి చెందిన మధ్యాహ్న భోజన (ఎండీఎం) ఏజెన్సీ కార్మికులు ఐఎఫ్‌టీయూలో చేరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ముత్తెన్న పాల్గొని, మాట్లాడారు. కార్మికుల హక్కుల సాధనకు ఐఎఫ్‌టీయూ ఎన్నో పోరాటాలు చేసిందని పేర్కొన్నారు. సంఘ ప్రతినిధులు సత్తెక్క, జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, రాజేశ్వర్, ఎర్రన్న, రాజనర్సు, సుల్తానా, శంకర్, రాములు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో టీచర్ల నిరసన



సిరికొండ: మండలంలోని రావుట్ల ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ఏమాత్రం చర్చించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా కేవలం ఐదు శాతం మధ్యంతర భృతి ప్రకటించడాన్ని వారు ఖండించారు. స్టీరింగ్ కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 3 రైతులకు చీకటిదినం



సిరికొండ: అక్టోబర్ 3 దేశంలోని రైతులకు చీకటి దినం అని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శులు దేవరాం, రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం లఖీంపూర్ ఖేరి ఘటనలో మృతి చెందిన రైతులకు నివాళి అర్పించారు. అనంతరం వ్యవసాయరంగ శాస్త్రవేత్త స్వామినాథన్ మృతిపట్ల సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు బాబన్న, లింబాద్రి, రమేష్, అనీస్, బాల్‌రెడ్డి, కిషోర్, నరేష్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

మోడల్ కళాశాలకు రూ.5లక్షల విరాళం



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలకు రూ.5లక్షల విరాళాన్ని ఎస్‌బీఐ ప్రతినిధులు మంగళవారం అందజేశారు. అర్బల్ మేనేజర్ సమంత, హైదరాబాద్ సర్కిల్ సీజీఎం రీజనల్ మేనేజర్ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ రాజేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి గ్రామానికి చెందిన యువకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజామాబాద్‌లోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు రాజేశ్వర్, రమేష్, హన్మంతు, దుర్గయ్య, నర్సయ్య, సురేష్, నగేష్, దశరథ్ ఉన్నారు.

రిటైర్డ్ అధికారులకే అందలం!

- నుడాలో వివిధ శాఖల్లో నాలుగేళ్లుగా కొనసాగుతున్న పలువురు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



నగరంలోని కార్పొరేషన్ కార్యాలయం

నిజామాబాద్‌నాగారం: నగర మున్సిపల్(నుడా)లో ఉద్యోగుల విషయంలో అధికార ప్రజాప్రతినిధులకు అనుకూలంగా ఉండే అధికారులకే అందలం దక్కుతుంది. నచ్చితే ఏళ్ల తరబడిగా వారిని కొనసాగిస్తున్నారు. ఈక్రమంలో రిటైర్డు అయినా ఉద్యోగులు ఆయా శాఖల్లో పెత్తనం చలాయిస్తూ, వారి కనుసన్నల్లోనే నడిపిస్తున్నారు. అయినా శాఖ ఉన్నతాధికారులెవరూ పట్టించుకోవడం లేదు.

ఆ ముగ్గురు..

నిజామాబాద్ మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్‌లో రిటైర్డు అయినా ఉద్యోగి ఇక్కడే ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా పదోన్నతులు పొంది చివరకు నాలుగేళ్ల క్రితం పదవీ విరమణ చేశారు. అనంతరం ఆ అధికారికి ప్రజాప్రతినిధి అండదండలు పుష్కలంగా ఉండడంతో నాలుగేళ్లుగా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో కొనసాగుతున్నారు. ఈయన స్థానంలో పని చేసేందుకు కొత్త ఉద్యోగులను నియమించాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో అధికారి కనుసన్నల్లోనే ఇంజనీరింగ్ వ్యవస్థ నడుస్తోంది. అలాగే ఎస్టాబిషన్ విభాగంలో మరో అధికారి ఇదే రీతిన కొనసాగుతున్నారు.కాగా ఓ రిటైర్డు అధికారిపై తీవ్రమైన ఆరోపణలు రావడంతో, సదరు అధికారికి ప్రజాప్రతినిధి అండదండలు లేకపోవడంతో మూడు రోజుల క్రితం పొడగింపు రద్దు చేసి ఇంటికి సాగనంపారు.

నేడు కౌన్సిల్ సమావేశం..

నగరంలోని నూతన మున్సిపల్ భవనంలో మొదటి కౌన్సిల్ సమావేశం బుధవారం జరుగనుంది. మేయర్ నీతూకిరణ్ అధ్యక్షతన, కమిషనర్ మంద మకరందు పర్యవేక్షణలో ఉదయం 11.00గంటలకు జరగనుంది. అర్బన్, రూరల్ ఎమ్మెల్యేలు బిగాలగణేష్‌గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్‌లు, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు హాజరుకానున్నారు. నగరంలోని 60 డివిజన్‌లకుసంబంధించి కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ వర్క్‌లకు, రెవెన్యూ టెండర్లు, జిల్లా పంచాయతీ నుంచి వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్లకు జీతాల పెంపు, సానిటేషన్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కొనసాగింపు తదితర వాటిపై చర్చ జరుగనుంది. అలాగే నగరంలో 60 డివిజన్లలో జరుగుతున్న పనులపై చర్చించనున్నారు. దీంతో పాటు మినీట్యాంక్‌పై కొత్తగా టెండరు వేసి 5 దుకాణాలు, పార్కింగ్‌పై చర్చ ఉంటుంది.

మోదీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు



సిరికొండ నుంచి వెళ్తున్న బీజేపీ నాయకులు

సిరికొండ/ధర్పల్లి: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి బీజేపీ శ్రేణులు, ప్రజలు మంగళవారం నిజామాబాద్‌లో నిర్వహించిన ప్రధాని మోదీ సభకు తరలివెళ్లారు. స్థానిక పార్టీ నాయకులు ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేయగా, అందులో పార్టీ శ్రేణులు, ప్రజలు నిజామాబాద్‌కు వెళ్లారు.

ఉచితంగా మంచినీటి పంపిణీ



నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ సభకు వచ్చిన ప్రజల దాహార్తిని తీర్చేందుకు నగరానికి చెందిన మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంచినీటిని పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపకుడు మంచాల జ్ఞానేందర్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు వెంకట నర్సాగౌడ్ పాల్గొన్నారు.

విపక్ష నేతల ముందస్తు అరెస్టులు





డిచ్‌పల్లిలో కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు.. సిరికొండ పోలీస్ స్టేషన్‌లో..

డిచ్‌పల్లి/సిరికొండ/ధర్పల్లి/నిజామాబాద్ రూరల్/మోపాల్(నిజామాబాద్‌రూరల్)/నిజామాబాద్ నాగారం: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో పోలీసులు మంగళవారం తెల్లవారుజామున వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నేతలు, సమ్మె నిర్వహిస్తున్న కార్మికులను ముందస్తు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం నిజామాబాద్‌లో పర్యటన సందర్భంగా వారిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదని పౌర హక్కుల సంఘం జిల్లా కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. అక్రమ అరెస్టులను ఖండించారు. అరెస్టయిన వారిని పోలీసులు మధ్యాహ్నం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.



ధర్పల్లి పోలీస్ స్టేషన్‌లో..



మోపాల్ పోలీస్ స్టేషన్‌లో..

ప్రధాని పచ్చి అబద్ధాల కోరు!

- కేసీఆర్‌పై పీఎం వ్యాఖ్యలు సరికావు
- రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్‌నాగారం: 'నిజామాబాద్ సభలో సీఎం కేసీఆర్‌పై ప్రధాని మోదీ నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని, ప్రధాని పచ్చి అబద్ధాల కోరని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. ఈమేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాని స్థాయి వ్యక్తి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పచ్చి అబద్ధాలు మాట్లాడడం అత్యంత హేయనీయమన్నారు. కేసీఆర్ ఎన్డీయేలో కలుస్తానని చెప్ప డం పచ్చి అబద్ధమని, ఎన్డీయేలో కలవమని మీరు బ్రతిమిలాడితే దేశాన్ని అమ్మే వారితో కలవమని కేసీఆర్ ఖరాఖండిగా చెప్పారన్నారు. నిజామాబాద్‌లో హెలికాప్టర్ దిగిన మోదీకి, కేసీఆర్ కట్టిన కలెక్టరేట్, కేటీఆర్ కట్టిన ఐటీ టవర్ చూసి కన్నుకుట్టి కహానీలు చెప్పిండన్నారు. కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలంటే ప్రధాని సాయం ఎందుకు అన్ని ప్రశ్నించారు. బీజేపీ ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలుపు ఆపలేరని స్పష్టం చేశారు.

గిరిజనుల అభివృద్ధికి సీఎం కృషి

మంత్రులు సత్యవతి రాథోడ్, ప్రశాంత్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

భీమ్‌గల్: గిరిజనుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ విశేషంగా కృషి చేస్తున్నారని, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే చెల్లుతుందని, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండలంలో మంగళవారం రూ.2.50కోట్లతో 48 తీజ్, సేవాలాల్ భవనాల నిర్మాణాల కోసం మంజూరైన నిదుల ప్రొసీడింగ్ కాపీలను మంత్రులు అందజేశారు. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని కుట్రలు చేసిన బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత, జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, డీసీసీబీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి స్థలంపై విచారణ

నవీపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ సీహెచ్‌సీ స్థలంపై డిప్యూటీ సర్వేయర్ వెంకటేశ్వర్‌రావ్ మంగళవారం విచారణ చేశారు. ఆస్పత్రి స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారని కలెక్టర్‌కు ఆస్పత్రి సిబ్బంది, స్థానికులు ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థలాన్ని వారు పరిశీలించి, హద్దులను ఏర్పాటు చేశారు. నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తానని డిప్యూటీ సర్వేయర్ పేర్కొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

నవీపేట: మండలంలో బతుకమ్మ చీరల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీపీ సంగెం శ్రీనివాస్ మంగళవారం విలేకరులకు తెలిపారు. మండలానికి 18,600ల చీరలు వచ్చాయన్నారు. అన్ని జీపీలకు పంపిణీ చేసి, అర్హులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఎంపీడీవో సాజిద్ అలీ, తహసీల్దార్ లు దన్వాల్, ఐకేపీ ఏపీవో భూమేశ్వర్‌గౌడ్ ఉన్నారు.

రేపు జాబ్‌మేళా

డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ శివారులో గల తిరుమల నర్సింగ్ కళాశాలలో ఈనెల 5న తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్), తెలంగాణలోని కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ, రిజిస్టర్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ, వివిధ దేశాల్లో నర్సింగ్ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పనాధికారి సిరిమల్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని నిర్దిష్ట నర్సింగ్, సంబంధిత ఉద్యోగ అవకాశాలు గురించి సమాచారాన్ని అందించడానికి వివిధ జిల్లాలో నమోదు డ్రైవ్/వర్క్‌షాపులను నిర్వహిస్తోందన్నారు. వివరాలకు 6302292450, 7893566493ను సంప్రదించాలన్నారు.

ముగిసిన పునశ్చరణ తరగతులు



నిజామాబాద్ సిటీ: ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల దూపా, దీపా నైవేద్యం పథకం అర్చకులకు గత మూడురోజులుగా నిర్వహించిన పునశ్చరణ తరగతులు మంగళవారం ముగిశాయి. నగరంలోని సాయిబాబా మందిరంలో గత ఆదివారం నుంచి మంగళవారం వరకు ఉమ్మడి జిల్లాలోని 595 మంది అర్చకులకు దేవాలయాలలో ఆచరించే పూజ విధానాల పట్ల పురోహితులు, పండితులు అర్చకులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో దేవాదా య, ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎన్ సుప్రియ, పరిశీలకురాలు కమల, కార్యనిర్వాహణాధికారులు రాం రవీందర్‌గుప్తా, గింజుపల్లి వేణు, వోగేటి శ్రీధర్, అర్చకులు జయరాజ్ జోషి, భాష్యం కృష్ణమూర్తి, జోషి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవాచార్యులుకు సన్మానం



నిజామాబాద్ సిటీ: విశ్వజ్యోతి సంక్షేమ సంఘం హైదరాబాద్ ఆధ్వర్యంలో నగరానికి చెందిన ప్రముఖ పురోహితుడు చిరంజీవాచార్యులకు మంగళవారం సన్మానం చేశారు. విశ్వజ్యోతి సంక్షేమ సంఘం 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయుష్కామ యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చిరంజీవాచార్యులకు ప్రధాన పురోహిత పీఠం ఇచ్చి సగౌరవంగా సత్కరించారు.

మహా గణపతికి అభిషేకం



నిజామాబాద్ సిటీ: నగరంలోని బోర్గాం(పీ) శ్రీ లక్ష్మీ గణపతి మహా ఆలయంలో మహా గణపతికి మంగళవారం శ్రీ శృంగేరి శివగంగ పీఠాధిపతి పురుషోత్తమ భారతిస్వామి అభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా పూజ అనంతరం భక్తులు స్వామికి పాదుక పూజలు నిర్వహించారు. స్వామిజీని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో విచ్చేశారు. ఆలయ వ్యవస్థాపకుడు అరుణ్ శర్మ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

తెయూ సమాచారం..

తెయూ ఆర్ట్స్ డీన్‌గా త్రివేణి



ఉత్తర్వులు అందజేస్తున్న రిజిస్ట్రార్ యాదగిరి

తెయూ(డిచ్‌పల్లి): తెయూ ఆర్ట్స్ డీన్ (కళల పీఠాధిపతి)గా తెలుగు అధ్యయన శాఖ ప్రొఫెసర్ వంగరి త్రివేణి నియామకమయ్యారు. తెయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ యాదగిరి త్రివేణికి నియామక ఉత్తర్వులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాణ్యమైన పరిశోధనలు కొనసాగేలా, ప్రామాణికమైన సిద్ధాంత గ్రంథాలు వెలువడే విధంగా కృషి చేస్తానని తెలిపారు. పలువురు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ప్రశాంతంగా పీజీ పరీక్షలు

తెయూ(డిచ్‌పల్లి): తెయూ పరిధిలో పీజీ బ్యాక్‌లాగ్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగినట్లు కంట్రోలర్ ప్రొఫెసర్ అరుణ తెలిపారు. ఉదయం నిర్వహించిన పీజీ 1వ, 3వ సెమిస్టర్ పరీక్షల్లో 302 మందికి 231 మంది హాజరు కాగా 71 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు కంట్రోలర్ తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించిన పీజీ 5వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలకు నలుగురు విద్యార్థులకు గాను ముగ్గురు హాజరు కాగా ఒకరు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

పీడీఎస్‌యూ హెల్ప్ డెస్క్ ఏర్పాటు

తెయూ(డిచ్‌పల్లి): తెయూ పీజీ కోర్సుల్లో నూతన ప్రవేశం పొందిన విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు తెయూ పీడీఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హెల్ప్ డెస్క్‌ను



ఏర్పాటు చేశారు. క్యాంపస్ ప్రధాన కళాశాల ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రాంగణంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు అధ్యక్ష, కార్యదర్శులు వి.సంతోష్, జయంతి తెలిపారు. పీజీ కోర్సుల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఏవైనా సందేహాలుంటే తమను సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9912252495, 7780605546 నంబర్లను సంప్రదించాలన్నారు.

చెవిలో పూలతో సిబ్బంది నిరసన



తెయూ(డిచ్‌పల్లి): తెయూ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చేపట్టిన నిరసన కార్యక్రమాలు మంగళవారం 13వ రోజుకు చేరాయి. క్యాంపస్‌లోని అంబేద్కర్ ప్రధాన కూడలి వద్ద ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తమ చెవుల్లో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఔట్‌సోర్సింగ్ యూనియన్ అధ్యక్షుడు బట్టు సురేశ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి బికోజీ, రామకృష్ణ, నరేశ్, సతీశ్, సుధీర్, ప్రేమ్‌కుమార్, తిరుపతి, గంగాధర్, నవ్య, మౌనిక, మంజుల, సవిత, సీత, సునీత, గులాబ్, సాయి, విజయ, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజరుపై ఫిర్యాదు చేస్తాం

ధర్పల్లి: ప్రజల సమస్యలపై చర్చించుకోవడానికి అధికారులు రాకపోవడంతో ధర్పల్లి ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరైన అధికారులుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ధర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు సైతం పరిష్కరించకపోవడంతో ప్రజాప్రతినిధులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు వివిధ శాఖలకు చెందిన అధికారులు సభలో ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అలాగే ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. గతంలో ఎన్ని సార్లు చెప్పినా సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి

ధర్పల్లిలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేసిన ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జెడ్పీటీసీ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్, ఎంపీడీవో లక్ష్మణ్, డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, ఎంపీవో రాజేష్ సర్పంచులు ,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నియామకం..



జక్రాన్‌పల్లి: మండలంలోని నారాయణ్‌పేట్ గ్రామానికి చెందిన పడాల నారాయణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు రాజా నరేందర్‌గౌడ్ మంగళవారం ఆయనకు నియామక పత్రం అందజేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,200	వెండి (కిలో)	72,000
22 క్యారెట్స్	54,575	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	50
జీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	35
జిర్నికాయ	60	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	30	60
వంకాయ	50	70	బీట్‌రూట్	25	50
పాలకూర	60	80	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	35	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	35	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పిషియన్)

స్క్రీన్-1	స్కంద(తెలుగు)-10.30,1.30,7.30 10.30 ; జవాన్(తెలుగు)-4.40
స్క్రీన్-2	పెదకాపు-1(తెలుగు)-10.30,7.20 చంద్రముఖి-2 (తెలుగు) - 1.25 ఫుక్రే-3 (హిందీ) - 4.30 జవాన్(తెలుగు)- 10.20
స్క్రీన్-3	చంద్రముఖి-2 (తెలుగు) - 10.40, 4.40, 7.40, 10.45; పెదకాపు(తెలుగు)-1.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	చంద్రముఖి-2 (తెలుగు) - 11.40, 6.25 జవాన్(హిందీ)- 3.00,9.45
స్క్రీన్-2	పెదకాపు-1 (తెలుగు) - 12.30, 7.10 స్కంద (తెలుగు) - 3.40, 10.20
స్క్రీన్-3	ది వాక్సీన్ వార్ (హిందీ) - 11.45,6.20 ,9.45 ; మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి (తెలుగు)- 3.10
స్క్రీన్-4	ఫుక్రే- 3 (హిందీ) - 12.15, 3.30, 6.45 మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)- 3.10
దేవి	పెదకాపు-1 (తెలుగు)
నటరాజ్	ఫుక్రే- 3 (హిందీ)
లలితామహల్	చంద్రముఖి-2 (తెలుగు)
విజయ్	స్కంద (తెలుగు)